## జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల విజేతలు వీరే :

నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబరు 28 (న్యూస్‌టుడే): జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల ఫలితాలను సోమవారం అసోసియేషన్ కార్యదర్శి శశిధర్ వెల్లడించారు. ఈ పోటీల విజేతలు వచ్చే నెలలో 14 నుంచి 17 వరకు విశాఖపట్టణంలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. విజేతల వివరాలు ఇలా ఉన్నాయి.....

అండర్-12 కేటగిరిలో: గంగాసాగర్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్ ............ప్రథమ స్థానంలో నిలిచాడు.

ఈనాడు
తేదీ 29-10-2002

24/02

## ప్రతిభకు పదును పెట్టిన సైన్స్‌ఫేర్



'లిక్విడ్ గ్లూకోజ్' తయారీ విధానాన్ని వివరిస్తున్న నిజామాబాద్ విజయ్ హైస్కూల్ విద్యార్థులు

ఈనాడు తేదీ: 29-10-2002

25/02

## జిల్లా సైన్స్‌ఫేర్ విజేతలు వీరే

బోధన్, అక్టోబర్ 29 (ప్రభాతవార్త): బోధన్ పట్టణంలో మూడు రోజులపాటు జరిగిన జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లోని వివిధ విభాగాల్లో బహుమతులు గెలుచుకున్న విజేతల వివరాలు ఇలా ఉన్నాయి.

**పర్యావరణ యాజమాన్యంలో:**
విజయ్ హైస్కూల్ (నిజామాబాద్) ప్రథమ బహుమతి..........

'ఆహార-వ్యవసాయం' విభాగంలో........
విజయ్ హైస్కూల్ (ఆర్మూర్) ద్వితీయ బహుమతిని గెలుచుకున్నాయి.

'ఆహారం-పౌష్టికాహారం' విభాగంలో.....
విజయ్ హైస్కూల్ (నిజామాబాద్) ద్వితీయ బహుమతిని............రూరల్ హైస్కూళ్లకు సంబంధించి విజయ్ హైస్కూల్ (ఆర్మూర్) ద్వితీయ బహుమతి.

'రవాణ సమాచార' విభాగంలో........
రూరల్ హైస్కూళ్ళకు సంబంధించి విజయ్ హైస్కూల్ (ఆర్మూర్) ప్రథమ బహుమతి.

విద్యా సాంకేతిక పరిజ్ఞానంలో.......
విజయ్ హైస్కూల్ (నిజామాబాద్) ద్వితీయ బహుమతి.

శక్తి వనరుల వినియోగంలో.......
విజయ్ హైస్కూల్ (నిజామాబాద్) ద్వితీయ, రూరల్ హైస్కూళ్లలో విజయ్ హైస్కూల్ (ఆర్మూర్) ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి.

వార్త
తేదీ 30-10-2002

26/02

## అంతర్ జిల్లా పాఠశాలల క్రికెట్ టోర్నీకి జిల్లా జట్లు ఖరారు.

నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబరు 30 (న్యూస్‌టుడే): రాష్ట్రస్థాయి అంతర్ పాఠశాలల అండర్-14, అండర్-16 క్రికెట్ టోర్నీలో పాల్గొనే జిల్లా బాలుర జట్లు ఖరారయ్యాయి. జట్ల ఎంపిక కోసం నాగారంలోని రాజారాం స్టేడియంలో పి.ఇ.టి.లు విజయ్ కుమార్, టి.వి సాగర్ రెడ్డి కసరత్తు చేశారు. అండర్ 14, 17 విభాగాల్లో ఎంపికయిన క్రీడాకారులు గురువారం ఉదయం 7 గంటలకు జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంకర్ భవన్ క్రీడామైదానంలో హాజరుకావాలని పి.ఇ.టి విజయ్ కుమార్ తెలిపారు. అంతర్‌జిల్లా పాఠశాలల క్రికెట్‌టోర్నీకి ఎంపికైన క్రీడాకారుల వివరాలిలా ఉన్నాయి.

అండర్-14 జట్టు: సిద్దార్థరెడ్డి (విజయ్ హైస్కూల్, నిజామాబాద్),............బి. పవన్ (విజయ్‌హైస్కూల్, నిజామాబాద్)..... అండర్-16 జట్టు: ఎ. పవన్ (విజయ్ హైస్కూల్, నిజామా బాద్)....... ఎల్. రాహుల్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్).........వి. గౌతమ్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్, అశోక్‌రాజ్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్)లు ఎంపికయ్యారు.

ఈనాడు
తేదీ: 30-10-2002

27/02

*About the promoter....*



## 'అమృత'మాల

విద్యార్థిలోకాన విజ్ఞాన మందించె
　　　　ఆనంద సుమమాల 'అమృత'-రాజ్ఞి
**మట్టిలోనున్నట్టి మాణిక్యమును దీసి**
　　　　మమత పంచిన యట్టి మాతృమూర్తి
**తెల్లవారి కథలు తేట తెల్లముజేసి**
　　　　కనుల ముందుంచిన కవనమూర్తి
**అలనాడు రచనతో ఆంధ్రత్రయమునేల**
　　　　పాఠకలోకాన ప్రణవ గీతి.

లక్ష్యసాధన జీవిత లక్ష్యమయ్యె
కార్య దక్షత కనువిందు కలుగుజేయ
విజయ కేతనమాకాశ వీధి కెగయ
సంస్థలెన్నియొ స్థాపించు సహనశీలి.

కనుసన్నలో పనులు కదలిపోవుచునుండ
　　　　'ఆదర్శవనిత'గా ఆదరించి
'భరతమునీ' వారు భవిత వాక్యము పల్క
　　　　-శ్రీకాకుళము నుండి సిరులు పంప
పత్రికారంగము ప్రణతులర్పణ జేసి
　　　　డాషింగు డేరింగు 'డయను' యనగ
**ముఖ్యమంత్రుల వారు ముగ్ధులై ముదముతో**
　　　　గౌరవించెను నాడు ఘనత తెలిసి.

'మనసు ఎదగని మనుషులు' మమత నింప
'సృష్టిలో తీయదన'మన్న సృజన కీర్తి
కంట నీటిని దెప్పించు కథలు వ్రాసె
కరుణ కలిగున్న మీ గూటి ఖగము నేను.

**-శ్రీ జి. శ్రీనివాస్,** *B.A.(Lit) T.P.T*

- ★ వందలమందికి ఆశ్రయం కల్పిస్తూ వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్నారు.
- ★ 29-8-2005 రోజున నిజామాబాద్‌లో జరిగిన 'వందేళ్ళ వందేమాతర' కార్యక్రమంలో తెల్లవారి వంచనలను కథా రూపంలో కళ్ళముందుంచిన కథకురాలు.
- ★ ఆంధ్ర (భూమి, జ్యోతి, ప్రభ) త్రయంలో ఎన్నో రచనలను ఆవిష్కరించారు.
- ★ శ్రీకాకుళంలో 'భరతమునీ ఆర్ట్స్ అకాడమి' వారిచే - 1996లో 'ఆదర్శవనిత'- పురస్కారం.
- ★ 1997-98లో 'బెస్ట్ అవుట్ స్టాండింగ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్' పురస్కారంతో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ యన్. చంద్రబాబు నాయుడుగారిచే సత్కారం.
- ★ 1999లో 'జర్నలిస్ట్ ఫెడరేషన్' - హైదరాబాద్‌వారిచే 'డోయెన్' పురస్కారం.
- ★ 'మనసు ఎదగని మనుషులు' తొలి కథానిక.
- ★ 'సృష్టిలో తీయనిది' మొదటి సీరియల్ (నవల)

## రాష్ట్రస్థాయి క్రికెట్, అథ్లెటిక్ క్రీడాంశాల్లో విజయ్ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక



టి. సిద్దార్థరెడ్డి



బి. పవన్

నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): నిజామాబాద్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలను నాగారం రాజారాం స్టేడియంలో నిర్వహించారు. పోటీలలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు విజయ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వసంత వివేక్ తెలిపారు. అండర్ 14 విభాగంలో సిద్దార్థరెడ్డి, అండర్ 17 విభాగంలో అభినవ్, పవన్ భిల్లా ఎంపికయ్యారని అన్నారు. పవన్ అండర్ 17 విభాగం క్రికెట్‌జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యారని రవి అన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో ఎల్. రాహుల్, ఎన్.వి. గౌతం, అశోక్‌రాజ్ ఎంపికయ్యారని ఆయన చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ ఐదు నుంచి విజయవాడలో జరుగనున్నాయని తెలిపారు. క్రీడాకారులు ఎంపికైన సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు దీపక్, స్టీవెన్‌లను కార్యదర్శి అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంతావివేక్, వైస్ ప్రిన్సిపాల్ సుజాత అభినందించారు.

వార్త

తేదీ: 1-11-2002

28/02

## పాఠశాలల క్రికెట్ జట్ల సారథులు సిద్దార్థరెడ్డి, పవన్

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 2 (న్యూస్ టుడే): అంతర్ జిల్లా పాఠశాలల క్రికెట్ టోర్నీకి ఇందూర్ క్రీడాకారులు టి. సిద్ధార్థరెడ్డి, ఎ. పవన్‌లు సారథ్యం వహిస్తున్నారు. నాగారంలోని రాజారాం స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో చక్కని ఆటతీరును ప్రదర్శించడంతో సెలక్టర్లు వీరిద్దరికీ జట్టు సారథ్యం బాధ్యతను అప్పజెప్పారు. అండర్-14 బాలుర జట్టు కెప్టెన్ గా టి. సిద్ధార్థరెడ్డి ఎంపికకాగా అండర్-16 బాలుర జట్టు కెప్టెన్‌గా ఎ.పవన్ ఎంపికయ్యారు. వీరు ఇద్దరు నిజామాబాద్ విజయ్‌హైస్కూల్ విద్యార్థులు, సిద్ధార్థరెడ్డి ఎనిమిదో తరగతి చదువుతుండగా. పవన్ పదో తరగతి చదువుతున్నాడు. ఇదే పాఠశాలకు మరో ఐదుగురు క్రీడాకారుల సైతం క్రికెట్ టోర్నీకి ఎంపిక కావటం విశేషం. అండర్-14లో అభినవ్, పవన్ బిల్లాలు అండర్-16లో ఎల్. రాహుల్, యస్.వి. గౌతమ్, అశోక్‌రాజ్‌లు ఎంపికయ్యారు.

ఈనాడు

తేదీ 3-11-2002

29/02

## జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీల విజేతలు వీరే !

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 26 (న్యూస్ టుడే): జిల్లా అమెచ్యూర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిరిగిరి రాజేశ్వర్ స్మారక జిల్లాస్థాయి ఎంపిక పోటీలు మంగళవారం ఇందూరులో నిర్వహించారు. అండర్-18 వయస్సుగల బాలబాలికలు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని ఈనెల 29నుంచి డిసెంబర్ 1వ తేదీవరకు విజయవాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నారు. ఈ పోటీల విజేతలకు మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో బహుమతులనందచేశారు. విజేతల వివరాలిలా ఉన్నాయి.

బాలికల విభాగంలో:

100 మీటర్ల పరుగులో సంపద (విజయ్ హైస్కూల్, నిజామాబాద్) ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. మరియు 200 మీటర్ల పరుగులో విజేతగా నిలిచారు.

ఈనాడు

తేదీ 27-11-2002

30/02

'నువ్వు ఎంత సేపు వాదించావు - ఎన్ని గంటలు చర్చించావు'
అన్నది కాదు -
'నీ వాదనతో ఎంతమందిని ఏకీభవించేలా చేశావు' అన్నదే
నీ వాదనకి బలం !

-కిరణ్‌బాల

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

I feel our school is one of the best schools in Nizamabad. I had good and unforgettable experiences and memories associated with my school. My teachers and friends have always been co-operative.



**K. Shilpa Reddy**
B.Tech - Engineering.
D/o Sri Sudershan Reddy
**Batch : 2001-02,**
**Adm.No.2004**

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

Vijay High School is a unique school. There should be atleast one Vijay High School in every town. I'm proud to say that I am a product of Vijay High School.



Paidimarri Kishore Kumar
B.E. Final Year
S/o Sri P. Ravi Kanth Sharma
**Batch : 1999-00,**
**Adm.No.2845**

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

The faculty in my school has been unmatching one. I can proudly say that I did my schooling in a best school.



**Shirish Kumar.K**
B.Tech. Final Year.
S/o Sri Haridas. K
**Batch : 1999-00,**
**Adm.No.1653**

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

I love my school very much and miss those precious moments that I had spent in my school.

A good foundation was laid for my life at school. It helped me in learning many more things.



**Rajya Laxmi. K**
M.CA. Final Year.
D/o Sri Haridas
**Batch : 1997-98,**
**Adm.No.1652**

**XXIII TALENT SHOW**
**(14-11-2002)**

*Venue:*
*VHS, Nizamabad*





| | | |
|---|---|---|
| Chief Guest | : | **Sri G. VENKAT RAM REDDY,** *(I.A.S, Joint Collector & Addl. Dist. Magistrate, Nzb.)* |
| Presided by | : | **Sri M. APPA RAO,** *(D.E.O, Nizamabad)* |
| Guest of Honour | : | **Smt. RAMA PRABHA,** *(Famous Cine Artist)* |




*Chief Guest:* ***Sri G. Venkat Ram Reddy,*** *I.A.S (Joint Collector & Addl. Dist. Magistrate, Nzb.) Presided by:* ***Sri M. Appa Rao,*** *(D.E.O, Nizamabad)*
*Guest of Honour:* ***Smt. Rama Prabha,*** *(Famous Cine Artist)*




*Guest of Honour:* ***Smt. Rama Prabha,*** *(Famous Cine Artist)*

ముద్దొస్తున్నానా?



సిగ్గేస్తోంది!




***Guests on the dais.***

**అలరించిన విద్యార్థుల టాలెంట్ షో:**

ఇందూరు, నవవంబరు 14 (న్యూస్ టుడే): విద్యార్థులలో దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికి తీయాలని జాయింట్ కలెక్టర్ జి. వెంకట్‌రాంరెడ్డి అన్నారు. నిజామాబాద్ శివారులోని ముబారక్ నగర్‌లో గల విజయ్ హైస్కూల్‌లో గురువారం రాత్రి టాలెంట్‌షో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ విద్యార్థులను, ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. ఇటువంటి టాలెంట్‌షోలను తరుచూ నిర్వహించాలని అంటూ ఈ సందర్భంగా విజయ్ హైస్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తరగతి గదులలో ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సినీనటి రమాప్రభ, డి.ఇ.ఒ అప్పారావు పాల్గొని ప్రసంగించారు.

**ఈనాడు**
**తేదీ 15-11-2002**

**31/02**

**విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలి**

ఇందూరు, నవంబరు 14 (న్యూస్‌టుడే): విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభా పాటవాలను టాలెంట్‌షోల ద్వారా వెలికితీయాలని జాయింట్ కలెక్టర్ జి. వెంకట్రాం రెడ్డి అన్నారు. నిజామాబాద్ శివారులోని ముబారక్‌నగర్‌లోగల విజయ్ హైస్కూల్‌లో గురువారం రాత్రి టాలెంట్‌షో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ విద్యార్థులను, ఉపాధ్యాయుల నుద్దేశించి మాట్లాడారు. ఇటువంటి టాలెంట్‌షోలను తరచు నిర్వహించాలని అంటూ ఈ సందర్భంగా విజయ్ హైస్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తరగతి గదులలో ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సినీనటి రమాప్రభ, డి.ఇ.ఒ అప్పారావు పాల్గొని ప్రసంగించారు.

**ఈనాడు**
**తేదీ: 15-11-2002**

**32/02**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**




సాంస్కృతిక ప్రదర్శనలిస్తున్న విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 23 (ప్రభాత వార్త): ఇందూర్ ఉత్సవ్-2002 శ్రీకార ఉత్సవంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ప్రేక్షకులను అలరించాయి. శనివారం రాత్రి స్థానిక రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన సమావేశం అనంతరం స్థానిక పాఠశాల విద్యర్థులతోపాటు నిజామాబాద్ విజయ్ హైస్కూలుకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన 'మామా మామ మామా' అనే జాన పద చలనచిత్ర గీతానికి చేసిన చక్కగా సాగింది. పల్లె పడుచుల వేషధారణలో చేసిన నృత్యం ప్రేక్షకులను అలరించింది. కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సంతోష్ రెడ్డి, వి.జి.గౌడ్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితర అధికారులతో పాటు పట్టణ ప్రముఖులు విద్యార్థులు తిలకించారు.

**వార్త**
**తేదీ: 24-11-2002**

**33/02**

### 26 నుండి విజయవాడలో అండర్ 16 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 24 (ప్రభాత వార్త): ఈ నెల 26 నుంచి 28 వరకు అంతర్ పాఠశాలల రాష్ట్రస్థాయి అండర్ 16 క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు విజయవాడలో జరుగ నున్నట్లు జిల్లా అంతర్ పాఠశాల క్రీడా నిర్వహణ కార్యదర్శి రాజయ్య తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల సందర్భంగా అండర్ 16 క్రికెట్ క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు.....**

ఎ. పవన్, అశోక్‌రాజ్, ఎల్. రాహుల్ (విజయ హైస్కూల్, నిజామాబాద్).... జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

**వార్త**

**తేదీ 25-11-2002**

34/02



కారులో షికారుకెళ్ళే పాలబుగ్గల పసిడీవాడా!

### VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

Learning not only studies but also 'behaviorism' has made me grow up correctly at Vijay High School. The thrill in learning sports and cultural activities can be felt only in Vijay High School.



**Ashwin Kumar Rander**
M.B.B.S - I year
S/o Dr. Kunj Biharilal Rander,
Batch : 2002-03,
Adm.No.2280

### అండర్-16 బాలుర క్రికెట్ జట్టు కెప్టెన్‌గా నరేందర్

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబరు 24 (న్యూస్‌టుడే): రాష్ట్రస్థాయి అంతర్ పాఠశాలల (అండర్-16) క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా బాలుర జట్టు ఖరారయింది. ఈ జట్టుకు నరేందర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 26 నుంచి 28 వరకు విజయవాడలో జరుగనున్నాయని జట్టు కోచ్ కమ్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్న అన్నారపల్లి జడ్పీ హైస్కూల్ పి.ఇ.టి విజయ్‌కుమార్ మోరే తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికయిన క్రీడాకారుల వివరాలు ఇలా వున్నాయి.

**అండర్-16 బాలుర జట్టు.............**

ఎ.పవన్..... ఎల్. రాహుల్.......... అశోక్‌రాజ్ (విజయ్ పబ్లిక్ స్కూల్, నిజామాబాద్)..... లు ఎంపికయ్యారు..... మేనేజర్‌గా చేపూర్ పి.ఇ.టి విద్యాసాగర్‌రెడ్డి, కోచ్‌గా పి.ఇ.టి రాజేశ్వర్ రెడ్డిలు వ్యవహరిస్తున్నారు.

**ఈనాడు**

**తేదీ 25-11-2002**

35/02

### ఇందూరు విద్యార్థులకు జాతీయస్థాయిలో గుర్తింపు

వినాయక్‌నగర్, డిసెంబర్ 2 (ప్రభాత వార్త): నవంబర్ 26 నుంచి డిసెంబర్ 1 వరకు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన నేషనల్ లెవల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో తమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందని ముబారక్ నగర్‌లోని విజయ్ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రభాదేవి తెలిపారు. 'ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్' విభాగంలో ఆంధ్రప్రదేశ్ నుంచి తమ స్కూల్ ఎంపికైందని, అందులో అతి తక్కువ ఖర్చు పరికరాలతో తయారు చేయబడిన 'పరిశ్రమల నుంచి వచ్చే కలుషిత నీటి'ని శుద్ధి చేసి పంట పొలాలకు ఉపయోగించుకోవడం, 'పాడైపోయిన ట్యూబ్ లైట్'తో కేవలం 9 రూపాయల ఖర్చుతో వెలిగించు కోవటం అనే ప్రయోగాలు ప్రదర్శించి దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రశంసలు పొందారని పేర్కొన్నారు. కలుషిత నీటిని శుద్ధ నీటిగా మార్చే ప్రాజెక్టును పదవ తరగతి విద్యార్థులైన రమ్యశ్రీ, ప్రతిమ సంయుక్త రూపొందించారని, వీరికి అవసరమైన సహకారం సైన్స్ ఉపాధ్యాయులు శైలజ, నర్సింహాచారి అందించారన్నారు. ఈ ప్రయోగాలకు సంబంధించిన రైటప్స్ పత్రాలు వేల సంఖ్యలో ఇక్కడికి వచ్చిన వారు తీసుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల పాఠశాల కార్యదర్శి అమృతలత అభినందించారు. మున్ముందు ప్రజలకు ఉపయోగపడే ప్రయోగాలు చేయించడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె చెప్పారు.

**వార్త**

**తేదీ 3-12-2002**

37/02

### జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో విజయ్ హైస్కూల్ ప్రతిభ:

నిజామాబాద్ (కంఠేశ్వర్), డిసెంబర్ 2, రాష్ట్ర రాజధానిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి సైన్స్‌ఫేర్ ఎగ్జిబిషన్‌లో నిజామాబాద్ పట్టణానికి చెందిన విజయ్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన 'ఎన్విరాన్‌మెంట్' మేనేజ్‌మెంట్ విభాగంలో పరిశ్రమల నుంచి వచ్చే కలుషిత నీటిని శుద్ధిచేసి పంటలకు వినియోగించడం, 'పాడైన ట్యూబ్‌లైట్'ను అతి తక్కువ ఖర్చుతో తిరిగి వెలిగించడం వంటి ప్రయోగాలను ప్రదర్శించి ప్రతిభను చాటుకున్నారు. హైదరాబాద్ పట్టణ వాసులే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల వారు కూడా ఈ ప్రయోగాల రైటప్స్ తీసుకున్నారు. కలుషిత నీటిని శుద్ధిచేసే ప్రాజెక్టును పదవ తరగతి విద్యార్థులు వి.వి.జి. రమ్యశ్రీ, కె. ప్రతిమలు సంయుక్తంగా రూపొందించారు. గైడ్ టీచర్‌గా ఎస్. శైలజ వ్యవహరించారు. అలాగే కాలిపోయిన ట్యూబ్‌లైట్‌ను వెలిగించే ప్రయోగానికి గైడ్‌గా ఎం.ఎన్. చారి వ్యవహరించారు. దేశం మొత్తంలో 243 ప్రయోగాలు రాగా, అందులో 37 అంశాలను ఉత్తమ ప్రదర్శనలుగా ఎంపిక చేశారు. వాటిలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు రూపొందించిన మురికినీటిని శుద్ధిచేసే ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచింది. పాఠశాల ప్రతిభను చాటిన విద్యార్థులను విజయ్ విద్యాసంస్థల కార్యదర్శి అమృతలత అభినందించారు.

**వార్త**

**తేదీ 3-12-2002.**

38/02

### జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ చాటిన విజయ్ హైస్కూల్ విద్యార్థులు

వినాయక్‌నగర్, డిసెంబర్ 3 (న్యూస్ టుడే): హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నవంబర్ 26నుంచి డిసెంబర్ 1 వరకు కొనసాగిన జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో విజయ్ హైస్కూల్ విద్యార్థులు చక్కని ప్రయోగాల్ని ప్రదర్శించి జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి చక్కని ప్రతిభను చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతా వివేక్ తెలిపారు. పరిశ్రమల నుంచి వచ్చే కలుషిత నీటిని శుద్ధి చేసి కేవలం 9 రూపాయల ఖర్చుతో తిరిగి వెలిగించుకోవటంపై ప్రయోగాలు ప్రదర్శించారని చెప్పారు. ఈ ప్రయోగాలను 10వ తరగతి విద్యార్థులైన వి.వి.జి రమ్య, కె. ప్రతిమ సంయుక్తంగా రూపొందించినట్లు ప్రయోగానికి పాఠశాల ఉపాధ్యాయులు ఎం. నర్సింహచారి, సైన్స్ టీచర్ శైలజ సహాయం అందించినట్లు తెలిపారు. జాతీయస్థాయిలో జరిగిన ఈ పోటీలలో పలు రాష్ట్రాలనుంచి మొత్తం 243 ప్రయోగాలు ప్రదర్శించినట్లు ఇందులో నిజామాబాద్ జిల్లా విజయ్ హైస్కూల్ ప్రదర్శించిన ప్రయోగాలలో మొదటిస్థానం సాధించినట్లు తెలిపారు.

**ఈనాడు**

**తేదీ 4-12-2002.**

39/02



### జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీల విజేతలు వీరే!

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 26 (న్యూస్‌టుడే): జిల్లా అమెచ్యూర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిరిగిరి రాజేశ్వర్ స్మారక జిల్లాస్థాయి ఎంపికపోటీలు మంగళవారం ఇందూర్‌లో నిర్వహించారు........

**బాలికల విభాగంలో**

100మీటర్ల పరుగులో సంపద (ప్రథమ), 200 మీటర్ల పరుగులో......... సంపద (విజయ్ హైస్కూల్, నిజామాబాద్) విజేతగా నిలిచారు.

**ఈనాడు**

**తేదీ: 27-11-2002**

36/02

### అభినందనలు...

వసంత ఋతువులోని ముత్యాల చినుకులు పుడమితల్లిని పులకరింప జేసినట్లు, 'విజయ్' తోటలో నాటిన చిరుమొలకలు... నిజామాబాద్ చిన్నారులు 'విజయ్' సంరక్షణలో ఎదిగి, ఎన్నో విజయ ఫలాలను అందుకున్నారు. అందుకుంటూనే ఉన్నారు. అభినందనలతో..

- బి. నిర్మల



### వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలు వీరే

.......... అర్బన్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విభాగంలో నిజామాబాద్ విజయ్ హైస్కూల్ ఏడవ తరగతి విద్యార్థి మేఘన ఆరవ తరగతి విద్యార్థి వై. సరళ ప్రథమ బహుమతి పొందారు............. పదవ తరగతి విద్యార్థి ఆర్. సందీప్ రాఠీ, తొమ్మిద వ తరగతి విద్యార్థిని ఎస్. శ్వేత వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నారు............ అర్బన్ హైస్కూల్ విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థి రాకేష్ మయ్యా, ఎనిమిదవ తరగతి విద్యార్థి సింధూజ రెండవ బహుమతి పొందారు....... అర్బన్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విభాగంలో ........ ఎనిమిదవ తరగతి విద్యార్థులు, బి. సుచిత్, కె. ప్రణవ రవళిలకు ద్వితీయ బహుమతులు లభించాయి..........

ఈనాడు

తేదీ: 12-12-2002

40/02



Art by:
L. Sai Prapoorna - IX A4
2005-06

### విజయవంతమైన స్వర్ణాంధ్ర రోలర్ స్కేటింగ్ ర్యాలీ :



ఇందూర్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త): 32వ జాతీయ క్రీడలను పురస్కరించుకొని జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర రోలర్ స్కేటింగ్ ర్యాలీ విజయవంతమయింది. తెలంగాణా జిల్లాల వ్యాప్తంగా 'వీరా ఆన్ వీల్స్' పేరుతో ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ నెల 8న ఉదయం జిల్లా కలెక్టర్ అశోక్‌కుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించగా స్కేటింగ్ క్రీడాకారులు జాతీయ రహదారిపై స్కేటింగ్ చేస్తూ సోమవారం సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్ చేరుకున్నారు. ఆదివారం రాత్రి కామారెడ్డిలో బస చేసిన క్రీడాకారులు జాతీయ రహదారి గుండా స్కేటింగ్ చేయడం పలువురిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్‌లో స్కేటింగ్ ర్యాలీకి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వాగతం పలికి జ్యోతిని స్వీకరించినట్లు జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం అధ్యక్షుడు పి.ఆర్. సోమాని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో క్రీడల శాఖ మంత్రి రాములు, రెవెన్యూ శాఖ మంత్రి అశోక్ గజపతి రాజు క్రీడాకారులను పూలమాలతో సత్కరించి అభినందించినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో జిల్లా నుండి సాత్విక్, గంగాసాగర్ (విజయ్ హైస్కూల్)...... పాల్గొన్నారని తెలిపారు.

వార్త

తేదీ 13-12-2002

41/02

### విజయవంతంగా రోలర్ స్కేటింగ్ ర్యాలీ

నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 12 (న్యూస్‌టుడే): 32వ జాతీయ క్రీడోత్సవాల సందర్భంగా జరిగిన స్వర్ణాంధ్ర రోలర్ స్కేటింగ్ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. 'వీరా ఆన్ వీల్' అనే పేరుతో తెలంగాణా జిల్లాల ర్యాలీని జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్, నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 8న కలెక్టర్ అశోక్ కుమార్ ప్రారంభించారు. క్రీడాకారులు స్కేటింగ్ చేస్తూ 9న హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరిన ర్యాలీ బుధవారం నిజామాబాద్ చేరుకుంది. ర్యాలీ విజయవంతమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ అశోక్‌కుమార్ ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. ర్యాలీలో సాత్విక్, గంగాసాగర్ (విజయ్ హైస్కూల్)............పాల్గొన్నారు.

ఈనాడు

తేదీ 13-12-2002

42/02



Art by:
Krishna Teja
VII A1
2005-06

(ప్రభాతవార్త, విజయవాడ)

జాతీయ క్రీడలనుంచి స్ఫూర్తిని పొందిన రాష్ట్ర విలువిద్య (ఆర్చరీ) క్రీడాకారులు జాతీయస్థాయి పాఠశాలల విలువిద్య పోటీలలో పతకాలు సాధించాలనే దృఢనిర్ణయంతో ఉన్నారు.



ఈ నెల 14వ తేదీ నుంచి 20 వరకూ కోల్‌కత్తాలో జాతీయ స్థాయి పాఠశాలల విలువిద్య పోటీలు జరగనున్నాయి. అందులో పాల్గొనే రాష్ట్ర జట్టుకు గత కొన్ని రోజుల నుంచి కృష్ణా జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియంలో శిక్షణా శిబిరం జరుగుతోంది. జిల్లా ఆర్చరీ కోచ్ నిశితదాన్ (పశ్చిమ బెంగాల్) క్రీడాకారులకు చక్కటి శిక్షణ ఇస్తున్నారు.......



**టి. చరితేష్ రెడ్డి:**

నిజామాబాద్ జిల్లాకు చెందిన అండర్-14 క్రీడాకారుడు చరితేష్ రాష్ట్రంలో చక్కటి ప్రతిభను కనబరచడంతో ప్రప్రథమంగా జాతీయస్థాయి పోటీలకు వెళ్తున్నాడు.



**టి. హరితేష్ రెడ్డి:**

స్కూల్ గేమ్స్ నేషనల్స్‌లో (2002)ఫీటా రౌండ్‌లో నాలుగు కాంస్య పథకాలను హరితేష్ సాధించాడు. కోల్‌కత్తాలో జరుగనున్న పోటీలలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

వార్త

తేదీ: 11-01-2003

1/03

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

I have many sweet memories of my school life which I can't express in words. I enjoyed every moment and was never under pressure. Learning was a fun for me in my school.



**G. Smitha**
B.Sc. (Comp.) III Year.
D/o Sri G. Uma Maheshwar Reddy.
**Batch : 2000-01,**
**Adm.No.3069**

జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి మీ కృషి, పట్టుదల, ప్రతిభ నిజామాబాద్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిఉంటుంది.

తారాచౌదరి, ప్రభాదేవి, వసంత, సుజాత గారల ప్రజ్ఞ, ప్రతిభ మీ సంస్థల ప్రగతికి దోహదం కలిగించాయి.

ఐదుగురూ ఒకే గొంతుగా విజయ్ పబ్లిక్ స్కూలును 'రజతోత్సవం' వరకు అగ్రభాగాన నడిపించగలగడం ముదావహం.

విజయ్ పబ్లిక్ స్కూల్ రజతోత్సవాల సందర్భంగా అభినందనలు తెలుపుతున్నాను.

-సి.హెచ్. మధు,
జలపాతం

పాపం పుణ్యం ప్రపంచమార్గం - కష్టం సౌఖ్యం శ్లేషార్థాలూ
ఏమీ ఎరుగని పిల్లల్లారా - ఐదారేడుల పాపల్లారా !

-శ్రీశ్రీ

**కరెంట్ పొదుపు ప్రయోగ ప్రదర్శనకు రాష్ట్ర స్థాయి బహుమతి:**

నవీపేట, ఫిబ్రవరి 1 (న్యూస్‌టుడే): వరంగల్ జిల్లా కాజీపేట్‌లోని గౌతమి బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో.......

**విజయ్ స్కూల్ ప్రయోగానికి స్పందన:**

...... రాష్ట్రస్థాయిలో విజయ్ స్కూల్ నిజామాబాద్ విద్యార్థులు ప్రయోగించిన 'పర్యావరణ పరిరక్షణ' అనే ప్రయోగానికి మంచి స్పందన లభించిందని చారి తెలిపారు. విద్యార్థులు గౌతమ్, అభినయ్‌లు ప్రదర్శించిన ఈ ప్రయోగానికి ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలో శ్రద్ధ చూపిస్తున్న విజయ్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ అమృతలత, విజయ్ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంత, వైస్ ప్రిన్సిపాల్ సుజాతలకు యువ సైంటిస్టు చారి కృతజ్ఞతలు తెలిపారు.

ఈనాడు

తేదీ 2-2-2003

2/03

## రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో నవీపేట యువశాస్త్రవేత్త ప్రతిభ



మాడిపోయిన ట్యూబ్‌లైట్ తిరిగి వెలిగించే ప్రక్రియను వివరిస్తున్న నర్సింహాచారి.

నవీపేట రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త): రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో............. నిజామాబాద్ విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు గౌతమ్, అభినయ్‌లు ప్రదర్శించిన "మురికి కాల్వ నీటిని శుభ్ర పరిచి సాగు, తాగునీరుగా వినియోగించే అంశం కూడా పలువురుని ఆకట్టుకొని మెప్పుపొందింది. ఈ ప్రయోగానికి రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి లభించింది గ్రామాల్లో వీధిలైట్లకు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ విధానంతో రూపొందించిన ట్యూబ్‌లైట్లను అమర్చితే విద్యుత్ ఆదాకు ఎంతో తోడ్పడుతుందని రూపకర్త నర్సింహాచారి 'ప్రభాత వార్త'కు వివరించారు.

వార్త

తేదీ: 2-2-2003

3/03



## వృత్తి...ప్రవృత్తులలో రాణించిన నేటి మహిళ !

మగువ

**ఒక మహాయాత్ర కూడా ఒక చిన్న అడుగుతోనే ప్రారంభమవుతుంది. అలాగే శ్రీమతి అమృతలత విజయయాత్రకూడా ఒక చిన్న స్కూలు టీచర్‌గా ప్రారంభమై విద్యాసంస్థల నిర్వాహకురాలిగా ఎదిగారు. ఆమె విజయం వెనుక ఆమె కృషి వుంది. కసి ఉంది...! నిరుత్సాహపర్చిన వారి నోళ్ళను ఆమె తన ఆత్మ విశ్వాసంతో మూయించారు.**



నిజామాబాద్ జిల్లాలోని మండల కేంద్రమైన జక్రాన్‌పల్లిలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు శ్రీమతి అమృతలత. ఎమ్.ఎ.పొలిటికల్ సైన్స్ ఎమ్.ఇడి. చదివిన శ్రీమతి అమృతలత ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా తన జీవితాన్ని ప్రారంభించారు. అరకొర సౌకర్యాలతో, కిక్కిరిసిన విద్యార్థుల సంఖ్యతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన శ్రీమతి అమృతలత తరగతి గదిలో తక్కువ సంఖ్య విద్యార్థులతో, నాణ్యమైన విద్యను అందించాలని గుర్తించారు. నిజామాబాద్ జిల్లా విద్యారంగంలో వెనుకబడి ఉంది. విద్యారంగంలో వెనుకబడిన విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే సంకల్పంతో విద్యా సంస్థలను ప్రారంభిస్తున్నట్లు విజయ్ గ్రూప్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ శ్రీమతి అమృతలత ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలిపారు. ఇదిలా ఉండగా 1980లో ఆర్మూర్‌లో, 1981 లో నిజామాబాద్‌లో విజయ్ పబ్లిక్ స్కూల్స్ స్థాపించినట్లు శ్రీమతి అమృతలత ఒక ప్రశ్నకు సమాధానం తెలిపారు. 1997 లో నిజామాబాద్ విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాల అనంతరం బాన్స్‌వాడలో ఆర్మూర్ మండల మునిపల్లిలో ఇంజనీరింగ్ కళాశాలలను ప్రారంభించినట్లు శ్రీమతి అమృతలత వివరించారు. తన నేతృత్వంలో ఎల్.కే.జి నుండి ఇంజనీరింగ్ కళాశాల వరకు విద్యాసంస్థలను ఏర్పాటు చేసి విద్యా రంగంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు శ్రీమతి అమృతలత వివరించారు. తమ విద్యా సంస్థల్లో చదివే పేద పిల్లలకు ఫీజు రాయితీలు, స్కాలర్ షిప్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒక్కొక్క బోర్డ్ డైరెక్టర్ ఒక ప్రతిభగల పేద విద్యార్థిని దత్తత తీసుకొని తమ సంస్థల్లో ఉచిత విద్యావకాశం కల్పిస్తున్నట్లు శ్రీమతి అమృతలత వివరించారు.

1998లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ద్వారా ఉత్తమ మహిళా నిర్వాహకురాలిగా అవార్డు అందుకున్నట్లు శ్రీమతి అమృతలత వివరించారు. విజయ్ గ్రూప్ నన్ను చైర్‌పర్సన్ శ్రీమతి అమృతలత విద్యారంగంలోనే గాకుండా సాహిత్య, సాంస్కృతిక రంగాలలో కూడా మంచి గుర్తింపు పొందారు. శ్రీమతి అమృతలత కవితలు, కథలు ఆంధ్రప్రభ, స్వాతి వార పత్రికలలో ఏభైకి పైగా ప్రచురితం అయ్యాయి. ఈమె రచించిన 'సృష్టిలో తీయనిది' నవల ఆంధ్రజ్యోతి వార పత్రికలో సీరియల్ గా ప్రచురించారు. నిజామాబాద్ నుండి అమృత్‌కిరణ్ అనే పత్రికను కొద్ది రోజులు వెలువడించారు. ఇది ఇలా ఉండగా తెలంగాణా ప్రాంతంలో ఎంతో మంది తెలివితేటలు, నటన ఉన్న కళాకారులు గుర్తింపుకు నోచుకోకుండా ఉన్నారని శ్రీమతి అమృతలత అన్నారు. తెలంగాణాలోని కళాకారులను ప్రోత్సహించాలన్న ఆలోచనలో ఒక తెలుగు టీ.వి సీరియల్ నిర్మించాలని అనుకుంటున్నట్లు శ్రీమతి అమృతలత తెలిపారు. తాను ఒక లక్ష్యంతో పట్టుదలతో పనిచేసి స్వయం కృషితో ఎదిగినట్లు దీనికికొంత అదృష్టం, దైవానుగ్రహం కలిసి వచ్చినట్లు శ్రీమతి అమృతలత వివరించారు. కాగా విద్యాసంస్థలను స్థాపించిన తొలి రోజుల్లో తాను అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నానని శ్రీమతి అమృతలత తెలిపారు. అయినా నిరుత్సాహం చెందకుండా కృషి చేస్తున్నట్లు శ్రీమతి అమృతలత వివరించారు. ఎంతో వెనకబడిన నిజామాబాద్ జిల్లానుండి స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదిగిన శ్రీమతి అమృతలతను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి దిశలో పయనించడానికి మహిళా లోకం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

శంకరశర్మ,
(ఆంధ్రప్రభ ప్రతినిధి)
నిజామాబాద్.

ఆంధ్రప్రభ

తేదీ 28-3-2003

4/03

'వర్కింగ్ అవర్స్'లో ఎప్పుడొచ్చినా - ఈ స్కూల్ వాతావరణం చాలా ప్రశాంతంగా కన్పిస్తుంది. అల్లరీ, హడావిడీ, గడబిడా ఏ మాత్రం కన్పించవు. స్కూల్ వదిలిపెట్టే సమయంలోకూడా డిసిప్లిన్, క్యూ సిస్టమ్ పాటిస్తారు. ఇతర స్కూళ్ళలో లేనిది ప్రత్యక్షంగా మీ స్కూల్లో కనిపించే మొదటి అట్రాక్షన్ ఇదే !

**- పి. నగేశ్‌రెడ్డి,** *L.F.L.H.M, Shakapur, Mdl: Navipet.*

